## "శ్రీమత్ సుందరకాండ పఠనం" – అన్నమాచార్య సంకీర్తనాలాపన (06 ని॥లు)

**01.** పల్లవి : తందనాన ఆహి తందనాన పురె తందనాన భళా తందనాన ।

బ్రహ్మమొకటె పరబ్రహ్మమొకటే పరబ్రహ్మ మొకటే పరబ్రహ్మ మొకటే ॥

॥ తందనాన ॥

**02.** చరణం : కందువగు హీనాధికము లిందు లేవు ।

అందరికి శ్రీహరే అంతరాత్మ ।

ఇందులో జంతుకుల మింతా నొకటే ।

అందరికి శ్రీహరే అంతరాత్మ ॥

॥ తందనాన ॥

**03.** చరణం : నిండార రాజు నిద్రించు నిద్రయు నొకటే ।

అండనే బంటునిద్ర అదియు నొకటే ।

మెండైన బ్రాహ్మణుడు మెట్టుభూమి యొకటే ।

చండాలు డుండేడి సరిభూమి యొకటే ॥

॥ తందనాన॥

**04.** చరణం : కడగి యేనుగు మీద కాయు యెండొకటే ।

పుడమి శునకము మీద పాలయు నెండొకటే ।

కడు పుణ్యులను పాప కర్ములను సరిగావ ।

జడియు శ్రీ వేంకటేశ్వరు నామ మొకటే ॥

॥ తందనాన॥

~ ~ ~

## "శ్రీమత్ సుందరకాండ పఠనం" – హనుమ నామ సంకీర్తనం (07 ని॥లు)

**01.** పల్లవి : శ్రీ హనుమ జయ హనుమ శ్రీ హనుమ జయ హనుమ !

!! శ్రీ హనుమ !!

**02.** చరణం :

అంజన తనయ జయ హనుమ - జానకి మోదక జయ హనుమ !

అంగద సన్నుత జయ హనుమ - శ్రీరామ దూత జయ హనుమ !!

!! శ్రీ హనుమ !!

**03.** చరణం :

ఆరోగ్య రక్షక జయ హనుమ - రావణ దర్పఘ్న జయ హనుమ !

లక్ష్మణ ప్రాణద జయ హనుమ - సింహిక ఘాతుక జయ హనుమ !!

!! శ్రీ హనుమ !!

**04.** చరణం :

ఉత్సాహ వర్ధక జయ హనుమ - జలధి లంఘన జయ హనుమ !

ఏకాంగ వీరా జయ హనుమ - లంకిణీ శిక్షక జయ హనుమ !!

!! శ్రీ హనుమ !!

**05.** చరణం :

సుగ్రీవ సచివా జయ హనుమ - సుందర మూర్తి జయ హనుమ !

అజ్ఞాన హరణ జయ హనుమ - పావన చరిత జయ హనుమ !!

!! శ్రీ హనుమ !!

**06.** చరణం :

పంచ దివ్యముఖ జయ హనుమ - జ్ఞాన గుణాంబుధి జయ హనుమ !

విజ్ఞాన దాయక జయ హనుమ - సంగీత లోలా జయ హనుమ !!

!! శ్రీ హనుమ !!

~ ~ ~